శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## అలుముకున్న నిర్లక్ష్యం.. చెట్లు తొలగించరా



**కోవూరు, మార్చి 2 ప్రభాతవార్త :** కోవూరు ఆర్‌డబ్ల్యూఎస్ సబ్ డివిజన్ పరిధిలోని ఐదు మండలాల్లో ఇటీవల వేసవిని దృష్టిలో పెట్టుకుని క్రాష్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించారు. ప్రస్తుతం పోతిరెడ్డిపాలెం పంచాయతీ ముంబయి జాతీయ రహదారిలో ఉన్న ఓవర్ హెడ్ ట్యాంక్ పూర్తిగా పిచ్చి చెట్లతో అలుముకుని ఉంది. ప్రస్తుతం జరుగుతున్న ఈ క్రాష్ పథకంలో అయినా ఈ రక్షిత ఓవర్ హెడ్ ట్యాంక్‌కు అలుముకుని ఉన్న పిచ్చి చెట్లను తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంత గ్రామస్తులు కోరుతున్నారు.

## సిఎం సహాయనిధినుంచి 10లక్షల ఎల్‌ఓసి అందచేసిన ఎమ్మెల్యే



**కావలి, మార్చి02 ప్రభాతవార్త** కావలి టిడిపి కార్యాలయంలో సిఎం సహాయనిధినుంచి 10లక్షల రూపాయల ఎల్‌ఓసిని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ఆదివారం బాధితులకు అందచేశారు. రెండురోజుల వ్యవధిలోని మరో 10లక్షల రూపాయల ఎల్‌ఓసిని సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఎమ్మెల్యే తెప్పించి బాధితులకు అందచేశారు. కావలి పట్టణం వైకుంఠపురానికి చెందిన 11 సంవత్సరాల షణ్ముఖప్రియ క్యాన్సర్‌వ్యాధితో చెన్నైలో చేర్చారు. శస్త్రచికిత్స అవసరమని 22 లక్షలు ఖర్చు అవుతుందని తెలియచేయడంతో వారు ఎమ్మెల్యేను ఆశ్రయించారు. స్పందించిన ఎమ్మెల్యే దగుమాటి 10లక్షల రూపాయల ఎల్‌ఓసిని బాధితులకు అందచేశారు. కుటుంబసభ్యులతో ఆ పాప యోగక్షేమాలు తెలుసుకుని వైద్యులతో ఆపరేషన్ విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కోరారు.

## కేంద్రమంత్రిని కలిసిన కాకర్ల



**వింజమూరు, మార్చి 2, ప్రభాతవార్త** కేంద్ర గ్రామీణ అభివృద్ధి కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రివర్యులు పెమ్మసాని చంద్రశేఖర్‌ను ఆదివారం అమరావతిలో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌ను ఎమ్మెల్యే కాకర్ల సురేష్ నెల్లూరు జిల్లాలో వెనుకబడిన మెట్ట ప్రాంతమైన ఉదయగిరి అభివృద్ధికి సహకరించాలని కోరారు. తమ వంతు సహాయ సహకారాలు తప్పక అందిస్తానని కేంద్ర మంత్రి తెలియజేశారు.

## జిల్లాలో మహిళలకు మూడు రోజుల పాటు ఆటలు సాంస్కృతిక పోటీలు




**నెల్లూరు కలెక్టరేట్, మార్చి 2, ప్రభాతవార్త** ఏ పీ ఎన్ జీ జీ ఓస్ అసోసియేషన్ నెల్లూరు జిల్లా మహిళా విభాగం చైర్పర్సన్ ఉదయగిరి చిన్నమ్మ అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్సవం 2025 వేడుకలు ఏసి సుబ్బా రెడ్డి స్టేడియంలో జరుగుతాయని ఆ సందర్భంగా పత్రిక సమావేశం నిర్వహించారు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఐఏఎస్ న మార్చి 8వ తేదీన జరగబోవు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ఉద్యోగులకు ఈ నెల 6,7 తేదీలలో స్పెషల్ పర్మిషన్ , 8 వ తేదీన సెలవు మంజూరు చేశారని ఈ అవకాశాన్ని నెల్లూరు జిల్లాలోని అన్ని శాఖల మహిళా ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని మహిళా స్పోర్ట్స్ ప్రాంభోత్సవ కార్యక్రమంలో ,కలెక్టర్ పాల్గొంటారని ఏ పీ ఎన్ జీ జీ ఓస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ కర్నాటి వెంకట శివారెడ్డి, ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఆలపర్తి విద్యా సాగర్ హాజరవుతున్నారని నెల్లూరు జిల్లాలో ప్రతి సంవత్సరం మాదిరిగా ఈసారి కూడా మహిళా ఉద్యోగులు అటు ఉద్యోగములో ఇటు కుటుంబాలలో ఎంతో ఒత్తిడికి గురి అవుతుంటారు. అందువల్ల వారికి మానసిక ఉల్లాసం కోసం ప్రశాంతత కోసం మహిళలకు మూడు రోజుల పాటు ఆటలు సాంస్కృతిక పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారుపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులు మన్నేపల్లి పెంచలరావు, జిల్లా కార్యదర్శి రామకృష్ణ, ఆంజనేయ వర్మ, కోశాధికారి ప్రసాద్ రెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శి పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో ఒత్తిడి దూరం
### - జిల్లా అదనపు ఎస్పీ సిహెచ్ సౌజన్య



**నెల్లూరు క్రైమ్, మార్చి 2, ప్రభాతవార్త:** యోగా ఒత్తిడిని జయిస్తుందని, ఆత్మస్థైర్యం నింపుతుందని అడిషనల్ యస్.పి.(అడ్మిన్) సిహెచ్. సౌజన్య పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం 2025 వారోత్సవాల్లో భాగంగా జిల్లా యస్.పి. జి.కృష్ణకాంత్ ఆదేశాల మేరకు ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నందు యోగాసనాలు, మెడిటేషన్, మ్యూజికల్ చైర్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ బందోబస్తులో ఎక్కువ సేపు నిలుచుకోవడానికి యోగా ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. యోగ ప్రతి ఒక్కరూ తమ జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. అనంతరం యోగ గురువు మురళి ఆధ్వర్యంలో టౌన్, రూరల్ మహిళా పోలీసులు, మహిళా సంరక్షణ కార్యదర్శులు ప్రాణాయామం, పలు యోగాసనాలను, సూర్య నమస్కారాలు సామూహికంగా నిర్వహించారు. అనంతరం మహిళా పోలీసులకు మ్యూజికల్ చైర్ నిర్వహించి, విజేతలను నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో టౌన్ డిఎస్పి సింధు ప్రియ, ఉమెన్ పోలీస్ స్టేషన్ సిఐ సుబ్బారావు, యోగ గురువు మురళి, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన



**బిట్రగుంట మార్చి 2 ప్రభాతవార్త :** బోగోలు మండలం అక్కరాజువారి కండ్రిక గ్రామంలో.. శ్రీ సీత కోదండరామ స్వామి లక్ష్మణ ఆంజనేయ ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన మహోత్సవం ఆదివారం జరిగింది.. అమర బచ్చు చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సాయంతో జరిగే ఈ కార్యక్రమానికి.. శంకుస్థాపన అమరా చారిటబుల్ ట్రస్ట్.. మేనేజింగ్ ట్రస్టీలు బచ్చు కృష్ణ కుమార్,సంధ్య దంపతుల చేతి మీదుగా వైభవంగా జరిగింది. నిర్మాణ కమిటీ, గ్రామ పెద్దలు, బంధు వర్గాలు సైతం పెద్ద సంఖ్యలు వేడుకల్లో పాల్గొన్నారు.. శ్రీరామ నామ స్మరణల మధ్య.. అర్చకులు వేదమంత్రోచ్ఛరణలతో శంకుస్థాపన మహోత్సవం జరిగింది.. పండుగ వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమం లో కొండబిట్రగుంట దేవస్థానం ఆలయ ఈఓ ఆరవ రాధాకృష్ణ,కొండబిట్రగుంట ఆలయ ధర్మకర్తలమండలి మాజీ ఛైర్మెన్ శ్రీరాంమాల్యాద్రి, విశ్రాంత ఇంజనీర్ గోపిక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అభాకస్‌లో ఎన్ఎల్ఎఫ్ విద్యార్థి ప్రతిభ
### రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానం



**కోవూరు, మార్చి 2 ప్రభాతవార్త :** కోవూరులోని కోనమ్మతోటలో ఉన్న న్యూలిటిల్ ఫ్లవర్ ఆంగ్ల మాద్యమ పాఠశాల విద్యార్థి ఎస్‌కే ఉమర్ ఇటీవల కాలహస్తిలో జరిగిన రాష్ట్రస్థాయి అభాకస్ పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానం సాధించారు. ఈ మేరకు ఉమర్‌ను కళాశాల కరస్పాండెంట్ వై. నందకిషోర్ ప్రత్యేకంగా అభినందించారు. తమ పాఠశాలలోని విద్యార్థులు కేవలం చదువులోనే కాకుండా ఇటువంటి పోటీల్లో కూడా మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో తమ పాఠశాల పేరు ప్రతిష్టతలను మరింత ఇనుమడింపజేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థి ఉమర్‌ను డైరెక్టర్ అనిత కూడా ప్రత్యేకంగా అభినందించారు.

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, మార్చి 2, ప్రభాతవార్త :** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి ఆదివారం సాయంత్రానికి 5 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 58.603టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్‌ఎఫ్‌సికి 350, ఎన్‌ఎఫ్‌సికి 650, పెన్నా డెల్టాకు 2480, కండలేరు వరద కాలువకు200 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 97.800 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

## మాది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం



**నెల్లూరు,మార్చి2 ప్రభాతవార్త-విద్య** తమది మాటలు చెప్పేప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని రాష్ట్ర పున్సిపల్‌శాఖమంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని స్థానిక 54వ డివిజన్ భగత్ సింగ్ కాలనీలో రోడ్డు విస్తరణలోపన్నుల్లో బాగంగా ఇండ్లు కోల్పోయిన బాధితులకు ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని, స్థానిక ప్రభుత్వ పాఠశాలలో జిమ్ ఎక్విప్మెంట్ పనుల శంకుస్థాపన కార్యక్రమాల్లో ఆయన పాల్గొని పూజా కార్యాక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతు రోడ్డు విస్తరణల్లో ఇండ్లు కోల్పోయిన 126మంది బాధితులకు 12 అంకణాల చొప్పున ఇంటి స్థలాలను అందజేయటం జరిగిందన్నారు. వైకాపా హయాంలో ఇంటి పట్టాల పేరుతో మోసం జరిగిందని ఆరోపించారు. నకిలీ పట్టాలను ఇచ్చి ప్రజలను మోసగించారన్నారు. ప్రస్తుతం బాధితుల పక్షాన తమ కూటమి ప్రభుత్వం నిలబడి పక్కా పట్టాలను అందించటం సంతోషంగా ఉందన్నారు. స్థానిక పాఠశాలలో 185మంది నిరుపేద కుటుంబాలకు చెందిన వారు ఉన్నారని వారి పూర్తి బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. ముందుగా పాఠశాల ప్రహరీ గోడ నిర్మిస్తామని, తరువాత జిమ్, ప్లే ఎక్విప్మెంట్ ఏర్పాటుచేస్తామన్నారు. గత ప్రభుత్వం పిల్లల బాగోగులను పట్టించుకోకుండా పక్కన పెట్టిందని దుయ్యబట్టారు , కనీసమౌళిక వసతులను సైతం వైకాపా ప్రభుత్వంలో చేపట్టలేదన్నారు. గత ప్రభుత్వం 10లక్షల కోట్లు అప్పుచేసిదన్నారు. వెంకటేశ్వరపురం రేల్వే బ్రిడ్జి పనుల్లో భాగంగా ఇండ్లు కోల్పోయిన వారికి నేడు ఆదుకోవటం జరిగిందని తెలిపారు. తమ ప్రభుత్వం ఎంత ఇబ్బందుల్లో ఉన్నా ఇచ్చిన మాట ను నెరవేర్చుకుంటూ వస్తుందన్నారు. సూపర్ సిక్స్‌కోసం తమ ప్రభుత్వం అన్నీ చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. ఇందులో ఇప్పటికే అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ, అడిషనల్ కమిషనర్ నందన్, నాయకులు తాళ్లపాక అనూరాధ, వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, శ్రీనివాసులు, కప్పిర రేవతి, కార్పోరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

### ఇచ్చినహామీ ప్రకారం ఇళ్లపట్టాల పంపిణీ
### మంత్రి పొంగూరు నారాయణ వెల్లడి



## కష్టాన్ని ఇష్టంగా మార్చుకుంటే జీవితం ఎంతో సుఖమయం : ఎమ్మెల్యే



**కావలి, మార్చి 2 ప్రభాతవార్త** విద్యార్థులు తమ లోపాలను సరిదిద్దుకుని కష్టాన్ని ఇష్టంగా మార్చుకుంటే జీవితం ఎంతో సుఖమయం అవుతుందని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. కావలి బృందావనం హౌసింగ్‌కాలనీ కళ్యాణమండపంలో శ్రీచైతన్య డిగ్రీకళాశాల 8వ విద్యవైభవ్ సెలబ్రేషన్స్ వేడుకల్లో ఆదివారం ఎమ్మెల్యే దగుమాటి ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యేను కళాశాల యాజమాన్యం ఘనస్వాగతంపలికి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు విద్యదశనుంచే క్రమశిక్షణతో ఉండాలన్నారు. అప్పుడే విద్యార్థులు ఉన్నత శిఖరాలను అందుకోవడానికి అర్హత సాధిస్తారన్నారు. తల్లిదండ్రులకు మంచిపేరు తెచ్చిపెట్టేవిధంగా నడవడిక ఉండాలన్నారు. విద్యార్థులు మత్తుపదార్థాలవైపువెళ్లి జీవితాలను అంధకారం చేసుకోవద్దన్నారు. క్షణికానందంకోసం జీవితాన్ని నాశనం చేసుకోవద్దన్నారు. 5 సంవత్సరాలపాటు కష్టపడి చదివితే జీవితాంతం ఆనందంగా ఉండవచ్చునన్నారు. ఇప్పుడు మనసంతోషాలకోసం సమయం వృధాచేస్తే జీవితం కష్టాలపాలవుతుందన్నారు. తాను రైతుకుటుంబంలోపుట్టి ఎన్నో కష్టాలుపడి ఈ స్థాయికి వచ్చానన్నారు. కష్టపడిచదివితే సాధించలేనిదంటూ ఉండదన్నారు. కావలి పట్టణంలో త్వరలో డిజిటల్ గ్రంధాలయానికి శ్రీకారంచుడతానన్నారు. ప్రతిఒక్క విద్యార్థి గ్రంధాలయానికి వచ్చి చదువుకోవడానికి చాలా ఉపయోగపడుతుందన్నారు. తుమ్మలపెంటరోడ్డు జెడ్పీహైస్కూల్‌లో నూతన విద్యకు శ్రీకారంచుడుతున్నానన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారధ్యంలో కూటమిప్రభుత్వాల ప్రణాళికలు, అధికారయంత్రాంగం సహకారంతో కావలి కనకపట్నంగా, కాస్మోపాలిటిన్ సిటీగా తయారుచేస్తామన్నారు. జల, వాయు, ఉపరితల రవాణామార్గాలు (రామాయపట్నంపోర్టు, ఫిషింగ్ హార్బర్, త్వరలో రానున్న దామవరం ఎయిర్‌పోర్ట్, నెంబర్ 16 హైవే, రైల్వేలైన్) అనుసంధానం ఉన్నకారణంగా అందుబాటులో వేగవంతమైన రవాణావ్యవస్థ కాబోతుందన్నారు. లక్షమందికి ఉపాధినిచ్చే 125000 కోట్లరూపాయల బిపిసిఎల్ రిఫైనరి ప్రాజెక్టుకు జూన్, జులై మాసాల్లో శంకుస్థాపన జరిగే అవకాశం ఉందన్నారు. ఇండోసెల్‌తోపాటు మరికొన్ని పారిశ్రామిక సంస్థలు రాబోతున్నాయన్నారు. విద్యార్థులు నూతన ఉత్సాహంతో ముందుకు వెళ్లాలన్నారు. కావలి నియోజకవర్గ అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే దగుమాటి పిలుపునిచ్చారు. ప్రజలకు సేవచేయడానికే రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు. ఈ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ బెజవాడ రవికుమార్, డైరక్టర్లు జానకిరాం, జి.రవికుమార్, ప్రిన్సిపాల్ పివి రావు, అకడమిక్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రవికాంత్, శ్రీచైతన్య జూనియర్ కళాశాల బాద్యులు శ్రీకర్ల వెంకయ్య, నందనవనం మధుసూధన్‌రావు, కొండయ్య, టిడిపినేతలు తిరివీధి ప్రసాద్, ఎస్‌కె.మస్తాన్, హరినారపరెడ్డి, కండ్లగుంట మధుబాబునాయుడు, తదితరులు పాల్గొన్నారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే జ్యోతిప్రజ్వలన చేశారు. ఉత్తమ విద్యార్థిని విద్యార్థులకు ఎమ్మెల్యే దగుమాటి చేతులమీదుగా మెమెంటోలు అందచేశారు.



## చెత్త నుంచి సంపద కేంద్రం ఇలా..... ఎరువు తయారు చేసేది ఎలా ?

**కోవూరు, మార్చి 2 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని పాటూరు గ్రామ పంచాయతీ పరిధిలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రారంభమైన నేపథ్యంలో కోవూరు మండలంలో తొలిసారిగా పాటూరు గ్రామ పంచాయతీలో చెత్త నుంచి సందప కేంద్రాన్ని పదేళ్ల క్రితం ఏర్పాటు చేశారు. అయితే ఈ కేంద్రం ఏర్పాటు విషయంలో అప్పటి అధికారులు ఆశించిన మేర చొరవ చూపిన దాఖలాలు లేవు. ఈ కేంద్రం నిర్మాణాన్ని పైకప్పు రేకులతో కాకుండా తాటాకులతో ఏర్పాటు చేశారు. ఇవి కేవలం కొద్ది రోజులు మాత్రమే ఉపయోగపడినా అనంతరం మొండి గోడలతో దర్శనమిచ్చింది. ఈ కారణంగా ఈ పథకం కింద ఏ లక్ష్యంతో ఈ కేంద్రాలను ఏర్పాటు చేశారో ఆ లక్ష్యం నెరవేరుతున్న దాఖలాలు లేవు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా ఈ చెత్త నుంచి సందప కేంద్రాలను ప్రతి పంచాయతీల్లో ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడమే కాకుండా ఈ కేంద్రాల నిర్వహణకు సంబంధించి అన్ని మండలాల్లో ఉన్న ఈవోపీఆర్డీలకు ప్రత్యేక శిక్షణ కూడా ఇవ్వడం జరిగింది. ప్రస్తుతం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకం కింద మొండి గోడలుగా దర్శనమిస్తున్న పాటూరులో ఉన్న ఈ చెత్త నుంచి సంపద కేంద్రాన్ని పున:నిర్మాణం చేసేలా సంబంధిత శాఖ అధికారులు చొరవ తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ సందప కేంద్రాల ద్వారా ఎరువులను తయారు చేసుకునే అవకాశం ఉన్న నేపథ్యంలో దీనిపై సంబంధిత అధికారులు దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది.



## శ్రీనివాస పద్మావతి మైన్‌పై అధికారులు దాడులు



**సైదాపురం, మార్చి 2, ప్రభాతవార్త** మండల పరిధిలోని రామసాగరం గ్రామ సమీపంలో ఉన్న శ్రీనివాస పద్మావతి మైన్‌పై రెవెన్యూ, పోలీసు శాఖ అధికారులు ఆదివారం సంయుక్తంగా దాడులు నిర్వహించారు. లీజు గడువు ముగిసిన శ్రీనివాస పద్మావతి మైన్‌లో అక్రమంగా తెల్లరాయి తవ్వకాలు నిర్వహిస్తున్నారని ఉన్నతాధికారులకు గ్రామస్తులు సమాచారం అందిచడంతో అధికారులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మైనింగ్ పరిసరాలను తనిఖీ చేసి వాటికి ఉన్న

### ట్రాక్టర్, జనరేటర్ స్వాధీనం

అనుమతులపై క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆ సందర్భంగా తహశీల్దార్ ఈగ రమాదేవి మాట్లాడుతూ శ్రీనివాస పద్మావతి మైన్‌లో ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా మైనింగ్ నిర్వహిస్తున్నారని స్థానికులు ఇచ్చిన సమాచారంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ, పోలీసు శాఖ సంయుక్తంగా దాడులు నిర్వహించడం జరిగిందని తెలిపారు. దీంతో మైన్ ప్రాంతంలో క్వార్జ్ తీసేందుకు నీరు బయటకు తీస్తున్న జనరేటర్, ట్రాక్టర్‌ను గుర్తించి ఎస్సై కాంతికుమార్‌కు స్వాధీనం చేయడం జరుగుతందని తెలిపారు. మైన్‌కు ఉన్న అనుమతులపై జిల్లా మైనింగ్ అధికారి బాలాజీ నాయక్‌ను వివరాలు అడుగగా ఈ మైన్‌కు డంపింగ్ లో ఉన్న క్వార్జ్‌కు మాత్రమే పర్మిషన్ ఇవ్వడం జరిగిందని, మైనింగ్ చేసేందుకు ఎటువంటి అనుమతులు లేవని తెలపడం జరిగిందని ఆమె తెలిపారు. ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించి అక్రమ మైనింగ్ తవ్వకాలు సాగిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె హెచ్చరించారు.

**శ్రీనివాసపద్మావతి మైన్‌లో అక్రమ మైనింగ్ జరుగుతుంది:** శ్రీనివాస పద్మావతి మైన్‌లో అక్రమంగా తెల్లరాయి తవ్వకాలు నిర్వహిస్తున్నారని, వెంటనే మేము సమాచారం తెలుసుకుని మైనింగ్ ప్రాంతానికి చేరుకుని నిర్వాహకులను అడుగగా మాపై దౌర్జన్యానికి పాల్పడ్డారని స్థానిక ప్రజలు తెలిపారు. 2019లో లీజు గడువు ముగిసిన మైన్‌లో ఎటువంటి అనుమతులు లేకుండా మైనింగ్ నిర్వహిస్తారని, అసలు డంపింగ్‌లో ఉన్న క్వార్జ్‌కు పర్మిషన్ ఎలా ఇస్తారని అధికారులను వారు నిలదీశారు. మా గ్రామంలో అక్రమంగా మైనింగ్ చేస్తే ఒప్పుకోమని వారు తెలిపారు.



## నారాయణలో క్యాన్సర్ సేవలు ప్రారంభం : ఉచిత స్క్రీన్నింగ్ పరీక్షలు




**నెల్లూరు, మార్చి 2, ప్రభాతవార్త-వైద్యం** నగరంలోని నారాయణ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో రోగుల కోసం పూర్తి స్థాయి అంకాలజి (క్యాన్సర్) సేవలను ప్రారంభించామని నారాయణ వైద్య, విద్యా సంస్థల కోఆర్డినేటర్ డాక్టర్ బిజు రవీంద్రన్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసులురెడ్డి తెలిపారు. ఆదివారం క్యాన్సర్ విభాగాన్ని ప్రారంభించిన అనంతరం నెల రోజులు పాటు క్యాన్సర్ రోగుల కోసం ఉచిత స్క్రీనింగ్ పరీక్షలకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని ప్రజలతో పాటు చుట్టు, పక్కల జిల్లాల వారు అన్ని రకాల క్యాన్సర్ సమస్యలకు చెన్నై, హైదరాబాద్ వంటి మెట్రో నగరాలకు వెళ్తున్నారన్నారు. అలా వెళ్లాల్సిన అవసరం లేకుండా తమ ఫౌండర్, మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఆశయాలకు అనుగుణంగా ఇక్కడ క్యాన్సర్ విభాగాన్ని ప్రారంభించామన్నారు. ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ హరిప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ మెడికల్, సర్జికల్, రేడియేషన్ అంకాలజితో పాటు పాలియేటివ్ కేర్ వైద్య సేవలు, టార్గెటెడ్ థెరపి, హార్మోనల్ థెరపి, ఇమ్మునోథెరపి లాంటి సేవలు అందుబాటులోకి తెచ్చామన్నారు. క్యాన్సర్ విభాగం ప్రారంభం సందర్భంగా వచ్చే నెల 2వ తేదీ వరకు మహిళలకు రూ.5,100 విలువ చేసే అబ్డామిన్- పెల్విన్ స్కాన్, సీబీపీ, చెస్ట్, ఎక్సేరే మోమోగ్రామ్, పాదస్మియర్, సీవీ 125 పరీక్షలతో పాటు గైనకాలజి, డెంటిస్ట్ కన్సల్టేషన్, అలాగే పురుషులకు అబ్డామిన్ స్కాన్, ఎక్స్ రే, సీబీపీ, పీఎస్, క్యాన్సర్ స్పెషలిస్టు, డెంటిస్టు కన్సల్టేషన్ పరీక్షలను ఉచితంగా చేస్తున్నామన్నారు. ముందస్తుగా క్యాన్సర్‌ను గుర్తించి నయం చేసుకునేందుకు ఉపయోగ పడే ఈ స్క్రినింగ్ పరీక్షలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెడికల్ అంకాలజిస్టు డాక్టర్ శ్రీవిద్య, సర్జికల్ అంకాలజిస్టు నా మనోభిరామ్, రేడిచేషన్ అంకాలజిస్టు డా. గురుసాయిరత్నప్రియ, రెడ్ క్రాస్ చైర్మన్ వాకాటి విజయకుమార్ రెడ్డి, రెడ్ క్రాస్ క్యాన్సర్ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ నాగేశ్వరరావు, మెడికవర్ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ యకంత్‌రెడ్డి, మెడికవర్ క్యాన్సర్ ఆసుపత్రి హెడ్ బిందురెడ్డి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## దగదర్తి శివాలయంలో వసంతాలు ఏకాంత సేవ



**దగదర్తి, మార్చి 2, ప్రభాతవార్త** మండల కేంద్రమైన దగదర్తి గ్రామంలో శివాలయం నందు ఆదివారం నాడు వసంతాలు ఏకాంత సేవ జరిగింది. తదనంతరం స్వామి పూలలంకారాంతో ఊరేగింపుగా భక్తులకు వసంతాలు జల్లుకుంటూ ఊరంతా స్వామిని ఊరేగించారు. భక్తులు స్వామికి కొబ్బరికాయలు కొట్టి హారతులు ఇచ్చారు. తర్వాత శివమాల ధరించిన స్వాములు అగ్ని గుండం తొక్కటం జరిగింది. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో శివమాల ధరించిన స్వాములు భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అంతా ఆలయ ధర్మకర్త కిషోర్, స్వామి ఆధ్వర్యంలో జరిగింది.

## లైలా కాన్వంట్ వీధి వ్యాపారులు ప్రసాద వితరణ



**బుచ్చి మార్చి 2 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం చెన్నూరురోడ్డులో లైలాకాన్వెంట్ వీధి సెంటర్‌లో వ్యాపారస్తులు భక్తులకు ప్రసాద వితరణ చేశారు. సుమారు 5 వందల మందికి ప్రసాదాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో గుబ్బా లక్ష్మణరావు, మధు,కిషోర్, వెంకటసత్యం, శివారెడ్డి, ప్రభాకర్, వేణుబాలు తదితరులు పాల్గొన్నారు. ఏటా ఈకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

## వెంగళరావునగర్‌లో రోడ్డుపై చెత్త



**ఉదయగిరి, మార్చి 2, ప్రభాతవార్త** ఉదయగిరి మండల పరిధిలోని వెంగళరావు నగర్ గ్రామంలో ఎక్కడపడితే అక్కడ చెత్త దర్శనమిస్తున్నట్లు గ్రామస్తులు వాపోతున్నారు. దీనిపై పలుమార్లు గ్రామ సచివాలయం అధికారులకు విన్నవించుకున్న వారు పట్టించుకోవడం లేదన్నారు. దోమలు ఎక్కువై పిల్లలు పెద్దలు తేడా లేకుండా విష జ్వరాలు భారిన పడుతున్నారని అధికారులు త్వరగా వాటిని అక్కడి నుంచి తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## రంజాన్ ఉపవాస శుభాకాంక్షలు



**ఉదయగిరి, మార్చి 2, ప్రభాతవార్త** ఉదయగిరి ముస్లిం సోదరులు, సోదరీమణులారా పవిత్ర రంజాన్ మాసాన్ని ఆచరిస్తూ ఉపవాసం పాటిస్తున్న మీ అందరికి హృదయ పూర్వక శుభాకాంక్షలు ఈ పవిత్ర నెల ఉపవాసం, ప్రార్థన, ఖురాన్ పఠనంతో మనస్సును పవిత్రం చేసుకునే కాలం. ఇది ఓర్పు, భక్తి, దయ, సేవా భావానికి ప్రతీక. ఉపవాస దీక్ష ద్వారా మనల్లో సహనం పెరిగి, మానవత్వం మెరుగుపడుతుంది. ఈ నెలలో చేసే ప్రార్థనలు, సత్కారాలు, ధర్మాలు మీ జీవితాల్లో ఆనందాన్ని, శాంతిని, ఐక్యతను తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నాను. ఈ పవిత్ర రంజాన్ మాసం మీకు ఆరోగ్యం, సంతోషం, అల్లాహ్ కృపను ప్రసాదించాలని కోరుకుంటూ రంజాన్ ముబారక్ తెలుపుతున్న మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, అభినవరెడ్డి.

## దానాల పండుగ రంజాన్

**ఉదయగిరి, మార్చి 2, ప్రభాతవార్త** రంజాన్ అనేది కేవలం పన్నెండు నెలల్లో ఒక నెల పేరు మాత్రమే ఈ నెల మొత్తం ఉపవాసాలు ఉండి, షవ్వాల్ నెల మొదటి రోజు జరుపుకొనే పండుగే రంజాన్ పండుగ ఇస్లాం. ముస్లిం సమాజానికి వారి కుటుంబాలలో ఇరుగు పొరుగున ఉండే బీదలను కలుపుకొని వారికి దానమిచ్చి పండుగ చేసుకునే విధానాన్ని నిర్ధేశిస్తుంది. తమ ఆత్మ గౌరవం కొద్ది కొందరు నోరు తెరిచి తమ ఆర్థిక స్తోమత, అవసరాల గురించి చెప్పలేరు అలాంటి వారిని సైతం కనిపెట్టి దానం చేయ్యమని ఇస్లాం చెబుతుంది. బీద సాదల, అవసరార్థుల, అన్నార్తుల హక్కును పటిష్టంగా నెరవేర్చటానికి, దానం విధిగా చేయటాన్ని ఆచరణాత్మకం గా నేర్చటానికి నిర్ధేశించబడిన నెల రంజాన్ ఈనెలంతా ఉపవాసాలు ఉండి ముస్లిం సమాజం ఈదుల్ ఫితర్(దానాల పండుగ) చేసుకునే ఓ ఉన్నత విధానం ఇస్లాం నిర్ధేశిస్తుంది. నేటితో మొదలవుతున్న ఖురాన్ అవతరించిన రంజాన్ నెలకు ముస్లిం సహోదరులందరూ స్వాగతం పలుకుతూ ఉపవాసాలు, నమాజులు, జకాత్, ఫిత్ర, పేదలకు దానం తదితర అన్నిటిలో పాలుపంచుకోవాలని, ఆత్మీయ ముస్లిం సోదరులందరికి రంజాన్ మాసారంభ శుభాకాంక్షలు తెలుపుతున్న ఉదయగిరి రోజ్ దార్ చారిటబుల్ ట్రస్టు ఉదయగిరి ప్రజలు.

## జనసేన ఆద్వర్యంలో మజ్జిగ చలివేంద్రం



**బుచ్చి మార్చి 2 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి వారి రథోత్సవంలో భాగంగా భక్తులకు జనసేన మండల పార్టీ అద్యక్షులు మాదవ్, ప్రసాద్ పలువురు నాయకులు చలివేంద్రం ఏర్పాటు చేసి భక్తులకు మజ్జిగ,వాటర్ ప్యాకిట్లు అందజేశారు. భక్తులు పెద్దఎత్తున పాల్గోనగా అందరికి మజ్జిగ ప్యాకిట్లు అందజేశారు.

# గణనీయంగా పెరుగుతున్న మాలకొండ ఆదాయం

**ఈ ఏడాది వేలంపాటల ద్వారా రాబడి రూ.4.16కోట్లు | గత ఏడాది కంటే అదనంగా సమకూరింది రూ.1.01కోటి.**




**వలేటివారిపాలెం మార్చి 2, ప్రభాతవార్త** మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి వారికి ఏటా వేలంపాటల ఆదాయం గణనీయంగా పెరుగుతుంది. స్వామివారి మహిమతోపాటు ఆలయ అధికారులు కృషివలన గత ఏడాది కంటె ఈ ఏడాది రూ.1,01,51,000లు అదనంగా సమకూరింది. దీంతో అధికారులు కృషినిపలువురు ప్రశంసిస్తు న్నారు. శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి మహి మాన్వితుడు. భక్తులపాలిట కల్పతరువై ఉన్నారు. స్వామివారిని చిత్తశుద్ధితో దర్శిస్తే కోరికలు తీరుతా యన్న నమ్మకం భక్తుల్లో దృఢంగా ఉంది.స్వామివారి మహిమను దశదిశలా వ్యాపింపచేయడంలో అధికారులు పాత్రప్రశంసనీయం.ఈ నేపద్యంలో తెలుగురాష్ట్రాలతోపాటు ఇతర దేశాలలో స్థిరపడిన తెలుగువారు సైతం స్వామి వారిని దర్శించి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తు ంటారు. విరాళాలు, కానుకలు, పిడికిటి రూకలు,నిలువు దోపిడీలు, తలవెంట్రుకలు, వస్త్రాలు,పాలు నెయ్యి తదితర ఐటమ్స్ స్వామివారికి సమర్పిస్తుంటారు. వీటితోపా టు వాహనాల పార్కింగురుసుము, రకరకాల అంగళ్లు తదితర 12రకాల ఐటమ్స్‌కు ఏటా బహిరంగవేలం వేయడం ఆనవాయితీ. ఇందులో బాగంగా గత నెల 28తేదీతో బహిరంగవేలం నిర్వహణ కార్యక్రమం పూర్తిచేశారు.తద్వారా స్వామి వారికి రూ.4,16,50,000లు ఆదాయం సమకూ రింది. గత ఏడాది ఆదాయం రూ.3,14,99,000 లు, కాగా ఈ ఏడాది రూ.1,01,51,000లు అదనంగా సమకూరింది.ఇందులో కేవలం తలవెంట్రుకల పాట ద్వారానే రూ.80.1లక్ష అదనంగా సమకూరింది.గత ఏడాది రూ.1.5కోట్లు, కాగా ఈ ఏడాది సీల్డ్ టెండరులో రూ.2.3కోట్లుకు ఖరారైంది. మిగిలిన 11రకాల పాటల మీద దాదాపు రూ.21.4లక్షల ఆదాయం సమకూరింది.ఒక్క నెయ్యిపాలు పాట తప్ప అన్ని రకాల ఐటమ్స్‌మీద గత ఏడాదికంటె అదనపు ఆదాయం సమకూరింది.కొబ్బరిచిప్పలమీద రూ.2.6లక్షలు,పారి ౧ంగు రుసుము మీద రూ.2.2 లక్షలు, చీరెలు రవికలు మీద రూ.10.2లక్షలు,కూల్ డ్రింక్స్‌మీద రూ.2.44 లక్షలు, రెండు బొమ్మల అంగళ్లమీద రూ.2.07 లక్షలు, టిఫన్‌అ ంగడి మీద రూ.1.14 లక్షలు, పాదరక్షల మీద రూ.75వేలు, పూజాసామాగ్రి మీద రూ.23వేలు, టెంకాయల మీద రూ.15వేలు మేర ఆదాయం సమకూరింది. ఇందుకు ఆలయ అధికారులు కె.వి.సాగర్‌బాబు, వెంకటేశ్వరరావు తదితరుల కృషి ప్రశంసనీయం. అయితే టెంకాయలు,పూజాసామాగ్రి పాటలలో ఆశించినరీతిలో పాటదారులు పాల్గొనకపోవడం గమనార్హం.దీంతో ఈ రెండు పాటలకు నామమాత్ర ఆదాయమే సమకూరింది.

# ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ మెట్ట ప్రాంతానికి మొండి చెయ్యి



**ఉదయగిరి, మార్చి2, ప్రభాతవార్త** ప్రభుత్వం తరుపున ప్రవేశపెట్టిన బడ్జెట్ వెనుకబడిన ప్రాంతాల సాగు తాగునీటి ప్రాజెక్టులకు కేటాయింపులో తీవ్రమైన అన్యాయం చేసిందని ఏపీ వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ మాదాల శ్యాంప్రసాద్ తీవ్రంగా ఖండించారు. అనేక దశాబ్దాలుగా ప్రారంభమైన తెలుగు గంగా గాలేరు నగరి హంద్రీనీవా వెలుగొండ ప్రాజెక్టులకు మెట్ట ప్రాంతాలకు సంబంధించిన ప్రాజెక్టులు పూర్తిగా అవసరమైన నిధులు కేటాయించకపోవడం, వెనుక బడిన ప్రాంతాల ఎడల ప్రభుత్వ వైఖరి ఏమిటన్న ది తెలియజేస్తుందని అన్నారు. నేటికి వ్యవసాయం మీద ఆధారపడిన 60 శాతం మంది ప్రజల ప్రయోజనాలకు తిలోదకాలు ఇవ్వడంగా పేర్కొన్నారు. మెట్ట ప్రాంతంలో ఉన్న మేధావులు ప్రజా సంఘాలు రైతు సంఘాలు ప్రభుత్వానికి అనేక పర్యాయాలు డిమాండ్ చేసిన విధంగా సాగునీటి ప్రాజెక్టులకు రాష్ట్ర బడ్జెట్‌లో కనీసం 10శాతం నిధులు అయినా కేటాయించి రాబోవు మూడు నాలుగు సంవత్స రాలలో పూర్తి చేయాలని కోరిన కోరికను పెడచెవిన పెట్టడం అప్రజాస్వామికమని ఆయన తెలిపారు. విభజన చట్టం ప్రకారం పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిది అయినా కానీ రాష్ట్ర ప్రభుత్వం దాన్ని తలకెత్తుకుని దానికి బడ్జెట్లో నిధులను కేటాయించడం అనేది మసి పూసి మారేడు కాయ చేయడమేనని ఆయన పేర్కొన్నారు. ఇప్పుడు వ్యవసాయ రంగానికి కేటాయించిన నిధులు గతంలో పాత పనులు చేసిన కాంట్రాక్టర్లకు ఇవ్వడానికే సరిపోతాయని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా ఉదయగిరి కనిగిరి, పొదిలి, దర్శి, మార్కాపురం మొదలైన ప్రాంతాలు అనదిగానిర్లక్ష్యా నికి నిరాధరణకు గురై ఇక్కడ ప్రజలు వ్యవసాయం లేక పొట్ట చేత పట్టుకుని వలసలు వెళ్లి బ్రతికే పరిస్థితి ఉందని, ఇప్పటికి ఈ బడ్జెట్లో వెలుగొండ ప్రాజెక్టుకు కనీసం నిదులను విడుదల చేయకుండా ఈ ప్రాంత ప్రజలను తీవ్రమైన ద్రోహం చేశారని ఆయన పేర్కొనడం జరిగింది. ఇప్పటికైనా వెలుగొండ ప్రాజెక్టు సోమశీల హై లెవల్ కెనాల్‌కు కనీస నిధులను కేటాయించి బడ్జెట్లో అవసరమైన సవరణలు చేసి ఈ ప్రాజెక్టు మెట్ట ప్రాంతాల్లో ఉన్న వెలుగొండ ప్రాజెక్టు సోమశీల హైలెవల్ కెనాల్‌కు తక్షణమే నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక పెద్ద ఎత్తున కలిసి వచ్చే వారందరిని కలుపుకొని ఆందోళన చేపట్టాల్సి వస్తుందని డాక్టర్ మాదాల శ్యాంప్రసాద్ తెలియజేశారు. వీరితో పాటు జనవిజ్ఞాన వేదిక నాయకులు దస్తగిరి అహ్మద్, గాజులపల్లి రామిరెడ్డి, రైతు స్వరాజ్య వేదిక రాష్ట్ర కార్యదర్శి పీవీ రమణయ్య, సామాజిక విశ్లేషకులు బసిరెడ్డి మాలకొండయ్య, రైతు పోరాట వేదిక నాయకులు ఆదినారాయణ, చిరంజీవి, రాఘవశ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో స్పందించిన చిన్నబజార్ పోలీసులు మహిళ, పసిపాప ప్రాణాలు కాపాడిన వైనం

**నెల్లూరు క్రైమ్, మార్చి 2, ప్రభాతవార్త** క్షణికావేశంలో ఆత్మహత్య చేసుకోబోతున్న మహిళతో పాటు ఆమె 7 నెలల పాప ప్రాణాలను చిన్న బజార్ సీఐ కోటేశ్వరరావు నేతృత్వంలోని పోలీసు బృందం కాపాడగలిగింది. నెల్లూరు రూరల్ పరిధికి చెందిన ఓ మహిళ శనివారం రాత్రి సౌత్ రైల్వే స్టేసన్ సమీపంలో ఆత్మహత్య చేసుకోవడానికి వెళుతున్నట్లు గుర్తించి డయల్ 112 ద్వారా కొందరు సమాచారం ఇచ్చారు. సమాచారం అందిన వెంటనే హుటాహుటిన సౌత్ రైల్వే స్టేషన్ నుండి ట్రాక్ మీద వెళ్తున్న మహిళను గుర్తించిన చిన్న బజార్ పోలీసులు ప్రభు కిరణ్, పుల్లయ్యలు మహిళను, ఆమె చేతిలోని 7 నెలల పసికందును గుర్తించి, ఒప్పించి, ఆమెను కాపాడి పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చారు. తదుపరి ఆమెను చిన్న బజార్ పోలీస్ స్టేషన్ సిఐ కోటేశ్వరరావు విచారించగా కుటుంబ కలహాల కారణంగా ఇంట్లో చెప్పకుండా వచ్చి ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించినట్లు తెలిపారు. తదుపరి ఆమె పూర్తి వివరాలను తెలుసుకొని సంబంధిత నెల్లూరు రూరల్ సిఐ ని సంప్రదించి, అక్కడ పోలీసుల ద్వారా ఆమె కుటుంబ సభ్యులకు సమాచారం అందించడం జరిగింది. ఆ సమాచారం మేరకు వారి కుటుంబ సభ్యులు స్టేషన్ కు పిలిపించి, ప్రేమ వివాహం చేసుకొని, ఇలా వేధింపులకు గురిచేయడం సరైనది కాదని, కుటుంబ సభ్యులకు కౌన్సెలింగ్ నిర్వహించి, ఆమెను కుటుంబ సభ్యులకు అప్పగించారు. కీలక సమయంలో వెంటనే స్పందించిన చిన్నబజార్ పోలీసులకు మహిళ కుటుంబ సభ్యులు కన్నీటితో కృతజ్ఞతలు తెలిపారు. క్షణికావేశంలో ఉన్న మహిళతో పాటు 7 నెలల పాప ప్రాణాలను కాపాడి చాలా మంచి పని చేసారని కానిస్టేబుల్స్ ను ప్రత్యేకంగా అభినందించారు. మహిళ తల్లిదండ్రులను వరిగొండ నుండి పిలించి, కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించి, క్షేమంగా కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## ఘనంగా మాజీ డిసిఎంఎస్ చైర్మన్ వేడుకలు



**కొడవలూరు, మార్చి 2, ప్రభాతవార్త :** ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్న ప్రజా నాయకుడు కొడవలూరు ముద్దుబిడ్డ వీరి చలపతిరావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# బిగ్ టీవి, కిమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం




**ముత్తుకూరు, మార్చి 2, ప్రభాతవార్త** ముత్తుకూరు గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ లో ఆదివారం బిగ్ టీవీ, కిమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిభిరానికి ముఖ్య అతిధిగా టిడిపి మండల ప్రధాన కార్యదర్శి నీలం మల్లికార్జున యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిగ్ టీవీ యాజమాన్యం ప్రజలకు వార్తలతో పాటు సేవా కార్యక్రమాలు చేయడం చాలా అభినందనీయమని ఆయన కొనియాడారు. కిమ్స్ హాస్పిటల్ వారు ఆంధ్రరాష్ట్రాల్లో ప్రతి చోట ప్రజలకు ఉచిత వైద్యం అందించి మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అలాగే జిల్లాలో ఐదు చోట్ల మెడికాల్ క్యాంపులు నిర్వహించడం చాలా అభినందనీయమన్నారు. ఉమ్మడి జిల్లాలోని ప్రముఖ డాక్టర్లచే ఈ మెగా ఉచిత వైద్య శిబిరంలో పాల్గొని రోగులను పరీక్షించి, ఉచితంగా మందులు అందజేసారు. ఈ శిభిరం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించారు. ఈ వైద్య శిభిరంలో పాల్గొన్న వారికి భోజన సౌకర్యాన్ని కూడా కల్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బొబ్బేపల్లి సురేష్, టిడిపి నాయకులు యల్లయ్య, శంకర్, వైద్య బృందం, బిగ్ టీవీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలి



**కోవూరు, మార్చి 2 ప్రభాతవార్త :** కోవూరులోని తహసీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికకు మండలంలోని అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని తహసీల్దార్ నిర్మలానందబాబా అన్నారు. కోవూరులోని తహసీల్దార్ కార్యాలయంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు హాజరైతే వచ్చిన సమస్యలను అక్కడికక్కడే లబ్ధిదారులకు వివరించే అవకాశం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని మండలంలోని అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోండి

**చేజర్ల మార్చి 2 ప్రభాతవార్త** చేజర్ల మండలం తాహసిల్దారు కార్యాలయంలో సోమవారం ఉదయం 10 గంటలకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తహసిల్దారు మురళీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొంటారని ఆయన చెప్పారు. మండలంలోని ప్రజలందరు ఈకార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఒ విజయలలితా కూడా పాల్గొంటారని ఆయన చెప్పారు.

## వడ్డెర కులస్తులకు చట్టసభల్లో స్థానం కల్పించాలి



**కావలిరూరల్, మార్చి2 ప్రభాతవార్త** వడ్డెర కులస్తులకు చట్టసభల్లో అన్ని రాజకీయపార్టీలు స్థానం కల్పించి వారి అభివృద్ధికి కృషిచేయాలని వడ్డెర సంక్షేమసంఘం రాష్ట్ర అధ్యక్షులు వడ్డెర కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ దేవళ్ళ మురళి తెలియచేశారు. వడ్డెర సంక్షేమసంఘం జిల్లా కోఆర్డినేటర్ గుంజి నరేష్ అధ్యక్షతన కావలి పట్టణంలోని ఎఎన్ఆర్ కళ్యాణమండపం నందు ఆదివారం కావలి వడ్డెర సంక్షేమసంఘం కావలి నియోజకవర్గ, కావలి పట్టణ అధ్యక్షులు, కమిటి సభ్యుల నియామక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్రఅధ్యక్షులు దేవళ్ళ మురళి పాల్గొని నూతనంగా ఎన్నుకోబడిన కమిటిసభ్యులకు నియామక పత్రాలను అందచేసి మాట్లాడారు. శాసనసభ, శాసనమండలి, రాజ్యసభలు అయిన చట్టసభల్లో, నామినేటెడ్ పదవుల్లో వడ్డెరలకు ప్రాతినిధ్యం కల్పించాలని తెలియచేశారు. వడ్డెర కులస్తులు ఎంతో వెనుకబడిఉన్నారని వారిని ఎస్టీజాబితాలో చేర్చి ప్రభుత్వాలు అండగా నిలవాలని కోరారు. వడ్డెరలకోసం ఐకమత్యంగా పోరాడి మన హక్కులను సాధించుకోవాలని తెలియచేశారు. వడ్డెర కులస్తుల ఆశాజ్యోతి వడ్డిఓబన్న జయంతిని అధికారికంగా ప్రకటించాలని ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్‌ను విద్యాశాఖామంత్రి నారా లోకేష్‌బాబును కలిసి జిఓను కూడా విడుదల చేయించడం జరిగిందని తెలియచేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఒక్కజిఓను విడుదల చేయించాలంటే ఎంతకష్టమో తెలుసుకోవాలన్నారు. ప్రతి పనికి వడ్డెర కార్మికులు సహకారంలేనిదే ఏ పని జరగదని తెలియచేశారు. ప్రభుత్వం క్వారీలను వడ్డెరలకు కేటాయించాలని తెలిపారు. నూతనంగా ఏర్పాటు అయిన కమిటి వడ్డెరజాతికోసం, కులంకోసం శక్తివంచన లేకుండా పనిచేయాలని మీకు అన్ని విధాలా సహాయసహకారాలు అందిస్తామని తెలిపారు. వడ్డెర హక్కులు సాధించేంతవరకు వడ్డెరలను చట్టసభల్లో పంపించేంతవరకు మా పోరాటం ఆగదని తెలియచేశారు.

–కావలి వడ్డెర సంక్షేమసంఘం కావలి నియోజకవర్గ కమిటి...కావలి నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు పల్లపు చిట్టిబాబు, గౌరవ సలహాదారులు తన్నీరు బాబు, నియోజకవర్గ అధ్యక్షులు మల్లె సూర్యనారాయణ, పట్టణ అధ్యక్షులు పల్లపు కొండలరావు, ప్రధానకార్యదర్శి తన్నీరు మాల్యాద్రి (బాబ్జి) ఉపాధ్యక్షులు వల్లెపు రమేష్, గుంజి ప్రసాద్, కుంచెపు రత్నం, గుంజి పాండురంగ, కోటకొండ శ్రీనివాసులు, కార్యదర్శి దేవళ్ళ శ్రీనివాసులు, జాయింట్ సెక్రటరీలు పల్లపు మోహన్, యనమల మాల్యాద్రి, వల్లెపు హరి, యువత అధ్యక్షులు యామాల సుధాకర్, కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఓసిసి నేషనల్ చీఫ్ అడ్వైజర్ గుంజి నరసింహారావు, రాష్ట్ర ప్రధానకార్యదర్శి బెల్లంకొండ శ్రీనివాస్, ఓసిసిఐ జిల్లా అధ్యక్షులు చంద్రగిరి రమణయ్య, జిల్లా మహిళా అధ్యక్షురాలు రామతులసమ్మ, కావలి నియోజకవర్గ వడ్డెరసంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో అభివృద్ధికి శ్రీకారం

**వరికుంటపాడు, మార్చి 2, ప్రభాతవార్త**



కూటమి ప్రభుత్వంలో ప్రతిగ్రామం అభివృద్ధిలో ముందుకు దూసుకుపోతుందని జడదేవి ఎస్సీ కాలనీలో నిర్మిస్తున్న సీసీ రోడ్లను టీడీపీ నేతలు దగ్గరుండి ఇలాంటి అవతవకలు లేకుండా పనులు చేయిస్తున్నారు. టీడీపీ క్లష్టర్ ఇన్‌ఛార్జీ గుర్రం గోపి మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గంలో శాసనసభ్యులు కాకర్ల సురేషన ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతుందని అన్నారు. జడదేవి గ్రామంలోని బీసీ, ఎస్సీ కాలనీలో ప్రతి వీధిలో సిమెంట్ రోడ్లను కూటమి ప్రభుత్వ హయాంలో చేపట్టి అభివృద్ధి చూస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు పొద మాధవ్, బ్రహ్మనాయుడు, అంతోని, కొండయ్య, పంచాయతీ రాజ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా కంటివైద్యశిబిరం



**కావలిరూరల్, మార్చి2 ప్రభాతవార్త** రోటరీక్లబ్ కావలి పట్టణశాఖ ఆధ్వర్యంలో నెల్లూరు సుశీల నేత్రాలయం సహకారంతో కావలి రామ్మూర్తిపేటలోని శ్రీ షిరిడిసాయిబాబా మందిరంనందు ఆదివారం ఉచిత కంటివైద్యశిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ వైద్యశిబిరంనందు సుశీల నేత్రాలయం ప్రముఖ కంటివైద్య నిపుణులు డాక్టర్ పి.సుధాకర్ వారిబృందం కంటిసమస్యలపై వచ్చినవారికి ఉచితంగా కంటిపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ పి.సుధాకర్ మాట్లాడారు. రోటరీక్లబ్ ఆధ్వర్యంలో నెల్లూరు సుశీల నేత్రాలయం సహకారంతో ఉచిత కంటివైద్యశిబిరాన్ని నిర్వహించడం జరిగిందని తెలియచేశారు. ఈ వైద్యశిబిరంనందు ఉచితంగా కంటిపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణి చేయడమే కాకుండా అవసరమైనవారికి కంటి ఆపరేషన్లు ఉచితంగా చేయడం జరుగుతుందని తెలియచేశారు. ఈ సదవాకాశాన్ని సద్వినియెగంచేసుకున్నవారికి ధన్యవాదాలు తెలియచేశారు. సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో రోటరీక్లబ్ కావలిపట్టణశాఖ అధ్యక్షురాలు ఎస్.స్వర్ణలత, సెక్రటరి మొగల్‌సలీంబేగ్, సభ్యులు కె.హరినారపరెడ్డి, జి.రమేష్‌రెడ్డి, జి.సురేష్‌రెడ్డి, ఎ.రమేష్‌రెడ్డి, కె.హరిప్రసాద్‌రెడ్డి, ఎంవియస్‌యస్‌వి ప్రసాద్, ఒ.వెంకటేశ్వర్లు, శ్రీషిరిడిసాయిబాబా ఆలయ ఆర్గనైజర్ శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**ఉలవపాడు, మార్చి 2, ప్రభాతవార్త** ఉలవపాడు మండలం నందు ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం తహశీల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం నందు నిర్వహించబడునని మండల అభివృద్ధి అధికారిణి ఎస్.విజయ తెలిపారు. కావున మండల ప్రజలందరూ ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు.

## పేదల ఆరోగ్యం కోసమే ఉచిత వైద్య శిబిరం



ఉలవపాడు, మార్చి 2, ప్రభాతవార్త పేదలఆర్యోగం కోసమే ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు డాక్టర్ కరీం అన్నారు. ఆదివారం ఉలవపాడులోని ఆర్య వైశ్య కళ్యాణ మండపంలో మోడికూర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఒంగోలు, స్నేహ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఆరోగ్యం పట్ల మండల ప్రజలు నిర్లక్ష్యం అజాగ్రత్తగా వ్యవహారిస్తారని వారికి అవగాహన కల్పించేందుకు ఈ ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ శిబిరంలో 300 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హాస్పిటల్ వారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డార్టర్ శ్రీనాథ్ ఎముకల్లో కీళ్ల నిపుణులు, డాక్టర్ జోష్ణ గర్భకోశాన్ని పురాలు, డాక్టర్ స్నేహకంటి వైద్య నిపుణులు తదితరులు పాల్గొన్నారు.

## కావలి శివాలయంలో భారీ అన్నసంతర్పణ, తెప్పోత్సవం



కావలి, మార్చి2 ప్రభాతవార్త కావలి పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీదుర్గాభ్రమరాంబసమేత మల్లేశ్వరస్వామి (కావలి శివాలయం) బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆదివారం మద్యాహ్నం భారీ అన్నసంతర్పణ కార్యక్రమం జరిగింది. రాత్రికి మహాదేవ పుష్కరిణిలో తెప్పోత్సవం అంగరంగవైభవంగా సాగింది. ఆలయ అనువంశిక అర్చకులు ఎఆర్ శశిధర్‌గురుకుల్ భక్తులకు సౌకర్యాలు కల్పించారు. ఉదయం ఆలయంలో విశేష అభిషేకార్చనలు, వైభవంగా జరిగాయి. శివగామినిసమేత ఆనందనటరాజస్వామి సేవాసంఘం సౌజన్యంతో అన్నసంతర్పణ కార్యక్రమం జరిగింది.

## సంక్షేమానికి చంద్రబాబు పెద్దపీట



**వింజమూరు, మార్చి 2, ప్రభాతవార్త** రాష్ట్రంలోని అన్ని వర్గాల అన్ని ప్రాంతాల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ప్రవేశపెట్టిన బడ్జెట్ బడుగు, బలహీన వర్గాలకు పెద్దపీట వేసిందని తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ పేర్కొన్నారు. ముఖ్యంగా బలహీన వర్గాల సంక్షేమానికి 47 వేల 457 కోట్లను మంజూరు చేయడం బలహీన వర్గాల పట్ల చంద్రబాబుకు ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. అలాగే ఎస్సీ, ఎస్టీ సంక్షేమానికి రూ.28వేల కోట్లు కేటాయించడం అభినందనీయమని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం పాలనలో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చడం రాష్ట్ర ప్రజలందరికి తెలిసిన సత్యం అన్నారు. అప్పుల కుప్పగా ఉన్న రాష్ట్రాన్ని సంక్షేమం అభివృద్ధి వైపు చంద్రబాబు నాయుడు సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళుగా బడ్జెట్లో నిధులు కేటాయించడం అభినందనీయమని అన్నారు. అలాగే ఎన్నికల్లో వాగ్ధానం చేసిన సూపర్ సిక్స్ పథకాలకు నిధులు కేటాయించడం శుభపరిణామమని అన్నారు. ఉదయగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో ఎంతగానో అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**వింజమూరు, మార్చి 2, ప్రభాతవార్త** వింజమూరు తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం ఉదయం పది గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించబడుతుందని తహశీల్దార్ హమీద్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి సోమవారం మండల స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రజల వద్దకు పరిపాలనను మరింత చేరువ చేసే ఉద్దేశంతో ప్రజా సమస్యల పరిష్కారం వేదిక కార్యక్రమాన్ని వికేంద్రీకరించి మరింత నాణ్యతతో కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. మండల స్థాయి అధికారులందరూ ప్రజా సమస్యల పరిష్కార ప్రజావేదిక కార్యక్రమానికి హాజరవుతారని ఆయన తెలిపారు. మండలంలో ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రజా సమస్యలను పరిష్కరించుకోవాల్సిందిగా ఆయన కోరారు.

## వైఎస్ఆర్‌సిపి అనుబంధ విభాగాల అధ్యక్షులకు శుభాకాంక్షలు

**అనంతసాగరం, మార్చి2, ప్రభాతవార్త:** వైఎస్ఆర్‌సిపి నియోజకవర్గానికి సంబంధించి వైఎస్ఆర్‌సిపి అనుబంధ విభాగాల అధ్యక్షులుగా పార్టీ అధ్యక్షులు వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం జాబితా విడుదల చేసింది. ఈసందర్భంగా ఆదివారం అనంతసాగరం మండల వైసిపి మండల కన్వీనర్ బిజివేముల పిచ్చిరెడ్డి మాటాల్డఉతూ వైసైఇపి ఆత్మకూరు నియోజకవర్గ యువత అధ్యక్షుడిగా బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి, ఆత్మకూరు అసెంబ్లీ నియోజకవర్గ ప్రచార విభాగం అధ్యక్షుడిగా అనంతసాగరం మండలానికి చెందిన అంబటి కృష్ణారెడ్డి అనుబంధ విభాగాల అధ్యక్షులుగా నియమితులైన వారందరికీ, అలాగే ముస్లిం సోదరులకు రంజాన్ మాసం శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రజా విజ్ఞప్తుల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి : తహసిల్దార్

**మర్రిపాడు, మార్చి2, ప్రభాతవార్త:** మండలంలోని ప్రజలందరూ ప్రజా విజ్ఞప్తుల కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ కోరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజలు తమసమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. ప్రతి సోమవారం మండల తహసిల్దార్ కార్యాలయంలో ఉదయం 10 నుండి మధ్యాహ్నం 2గంటల వరకు ప్రజా విజ్ఞప్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు. కావున మండల ప్రజలు, రైతులు తమ భూ సమస్యలు, ఇతర సమస్యల పరిష్కారం కొరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా దరఖాస్తు చేసి అందుకు రసీదును పొంది నిర్ణీత కాల వ్యవధిలో సమస్యను పరిష్కరించుకోవాలని తహసిల్దార్ తెలిపారు.

## క్యాన్సర్‌బాధిత కుటుంబానికి బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణి



**కావలిరూరల్, మార్చి 2 ప్రభాతవార్త** కావలి పట్టణం పాతవూరు విష్ణాలయం సెంటర్‌వద్ద నివాసముంటున్న క్యాన్సర్ బాధితులు కాగొల్లు ప్రసన్నవారి తల్లి సుశీల బ్రెస్ట్‌క్యాన్సర్‌తో బాధపడుతున్నందున కానిస్టేబుల్ కోవూరు మురళి దాతృత్వంతో హ్యాపీసేవాసంస్థ ఆధ్వర్యంలో ఆదివారం బాధిత కుటుంబానికి రైస్‌బ్యాగ్, నిత్యావసర సరుకులు, నగదు మొత్తం కలిపి 10వేల రూపాయల కు సహాయం అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా హ్యాపీసేవాసంస్థ గౌరవ అధ్యక్షులు షేక్.ఖాదర్‌బాషా మాట్లాడారు. కావలి డీఎస్పీ కార్యాలయంలో రైటర్‌గా విధులు నిర్వహిస్తున్న కోవూరు మురళి, అనీల దంపతుల కుమార్తె కోవూరు వన్షిక పుట్టినరోజు సందర్భంగా వారి దాతృత్వంతో ఒక నిరుపేద కుటుంబానికి చేయూతనందించడం ఎంతో అభినందనీయమని తెలియచేశారు. దాత కుటుంబసభ్యులందరికి హ్యాపీసేవాసంస్థ ద్వారా ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు. పాప వన్షికకు జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో హ్యాపీసేవాసంస్థ అధ్యక్షులు సయ్యద్ ఘనీబాష, ఉపాధ్యక్షులు దేవరకొండ విజయ్, సలహాదారులు చేవూరు ప్రభయ్య, సయ్యద్ హాఫీజ్‌అలి, తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మితిరుపతమ్మకు జమాతె ఇస్లామిహింద్ ఆర్థికసహాయం



**కావలిరూరల్, మార్చి 2 ప్రభాతవార్త** కావలిపట్టణం సౌత్ జనతాపేటలో నివాసముంటున్న వేముల మాల్యాద్రి, ధనమ్మ దంపతుల చిన్నకుమార్తె కావలి విట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో బి.టెక్ మొదటి సంవత్సరం చదువుతున్న లక్ష్మి తిరుపతమ్మకు రక్తకణాలు నిర్జీవమై కోటిమందిలో ఒక్కరికి వచ్చే ప్రాణాంతకవ్యాధితో బాధపడుతున్నందున జమాతె ఇస్లామిహింద్ కావలిశాఖ తరపున ఆదివారం ఆర్థికసహాయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జమాతె ఇస్లామిహింద్ కావలిశాఖ బాధ్యులు మహబూబ్‌బాష మాట్లాడారు. వేముల మాల్యాద్రి, ధనమ్మ దంపతులు టిఫిన్‌బండి నడుపుకుంటూ ఇద్దరు ఆడపిల్లలను చదివించుకుంటున్నారని వారిలో లక్ష్మితిరుపతమ్మకు సిస్టమిక్ లూపస్‌ఎరిథామేటస్ వ్యాధి రావడంతో రాయవెల్లూరు సిఎంసి హాస్పిటల్ డాక్టర్ సతీష్ వ్యాధిని గుర్తించి ప్రస్తుతం మొదటిస్టేజిలో ఈ వ్యాధి ఉన్నందున తీవ్రమైన ఒంటినొప్పులతో బాధపడుతుందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జమాతె ఇస్లామిహింద్ సభ్యులు ఎస్‌డి జిలాని, ఆబిద్, చాన్‌బాష, ఫాతిమా, నూర్జహాన్, బుష్రా, షకీల, తదితరులు పాల్గొన్నారు.

## కొత్త మోటర్ చట్టం పైన అవగాహన



**బిట్రగుంట మార్చి 2 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన కొత్త మోటర్ చట్టంపై బిట్రగుంట ఎస్సై భోజ్య నాయక్ అవగాహన కలిగించారు ఆదివారం బోగోలులో కొత్త చట్టంపై ప్రజల్లో అవగాహన కలిగించి చట్టాన్ని ఉల్లంఘిస్తే ఎలాంటి జరిమానాలు ఉంటాయో ఆయన వివరించారు ప్రభుత్వం రూపొందించిన చట్టానికి కట్టుబడి వాహనదారులు నడుచుకొని సురక్షిత ప్రయాణం చేయాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

## చలపతిని పుష్పగుచ్ఛంతో అభినందించిన మాజీ మంత్రి



**కోవూరు, మార్చి 2 ప్రభాతవార్త** : డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్, వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి వీరి చలపతి రావు జన్మదినం సందర్భంగా ఆదివారం ఆయన నివాసంలో మాజీ మంత్రి, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ప్రసన్నకుమార్‌రెడ్డి కలిసి పుష్పగుచ్ఛంతో పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతు విభాగం అధ్యక్షుడు అచ్యుత్‌రెడ్డి, పార్టీ నేతలు నవీన్‌కుమార్‌రెడ్డి, బాల శంకర్‌రెడ్డి, సీహెచ్ శేషగిరి, డి. సాయిరెడ్డి, డి. మధుసూదన్‌రావు, గాజుల మల్లికార్జునరావు, శ్రీనివాసులురెడ్డి, తదితరులు ఉన్నారు.

## పలువేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**కావలి, మార్చి2 ప్రభాతవార్త కావలి** పట్టణంలో ఆదివారం జరిగిన పలు కార్యక్రమాల్లో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

**–జమ్మలపాలెం కెవిఆర్ కళ్యాణమండపంలో...**కావలికి సమీపంలోని జమ్మలపాలెం కెవిఆర్ కళ్యాణ మండపంలో కావలి పట్టణానికి చెందిన సిమెంట్, ఐరన్ వ్యాపారి సిద్ధవరపు వెంకటరామిరెడ్డి, అరుణ దంపతుల కుమార్తె హర్షిణిరెడ్డి వివాహానికి ఎమ్మెల్యే దగుమాటి హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. అందరిని పేరుపేరునా పలకరించారు.

**–టిడిపినేత ఉప్పల సుధాకర్ నూతన గృహప్రవేశంలో...**కావలి పట్టణ 3వ వార్డులో నివసిస్తున్న టిడిపి నాయకులు ఉప్పల సుధాకర్, రమాదేవి దంపతుల నూతన గృహప్రవేశం, సత్యనారాయణవ్రతం వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. సత్యనారాయణస్వామికి పూజచేశారు. తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఎమ్మెల్యే దగుమాటిని ఘనంగా సత్కరించారు.

**–ముసునూరు ఎంకెఆర్ కన్వెన్షన్‌లో...** కావలి పట్టణానికి చెందిన దంతవైద్యులు వెంకట్, పల్లవి దంపతుల కుమారుల పంచకట్టు కార్యక్రమం ముసునూరు ఎంకెఆర్ కన్వెన్షన్‌లో ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ఆచిన్నారులనుఆశీర్వదించారు. బాగా చదువుకునిఉన్నతశిఖరాలు అధిరోహించాలని తెలిపారు.

**–క్లాత్‌మర్చెంట్ అసోసియేషన్ కళ్యాణమండపంలో...**కావలిపట్టణానికి చెందిన టిడిపి నాయకులు చేగు నారాయణరావు, విజయలక్ష్మి కుమారుల పంచకట్టు కార్యక్రమంలో ఎమ్మెల్యే దగుమాటి పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు.

**–బృందావనం హౌసింగ్‌కాలనీ కళ్యాణమండపంలో...**కావలిపట్టణంనకు చెందిన లక్ష్మిరెడ్డి మనవడు పుట్టినరోజు వేడుకల్లో ఎమ్మెల్యేపాల్గొని ఆ చిన్నారిని ఆశీర్వదించారు. అందరిని పేరుపేరునా పలకరించారు.

**–కావలి టిటిడి కళ్యాణమండపంలో...** కావలి పట్టణ టిటిడి కళ్యాణమండపంలో ఆదూరు వెంకటరమణ, జానకి దంపతుల కుమార్తె వసుంధర వివాహవేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

**–బడ్జెట్ బార్బర్ సెలూన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే...**కావలి పట్టణ మాగుంట పార్వతమ్మ రోడ్డులో జెడి కాంప్లెక్స్‌లో నూతనంగా ఏర్పాటుచేసిన బడ్జెట్ బార్బర్‌సెలూన్‌ను కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ఆదివారం ప్రారంభించారు. వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో కావలి టిడిపి నాయకులు కండ్లగుంట మధుబాబునాయుడు, తిరివీధి ప్రసాద్, నున్నా మురళి, కేతిరెడ్డి విష్ణుతేజరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ మెగా లోక్ అదాలత్ సేవలను వినియోగించుకోవాలి



**బిట్రగుంట మార్చి 2 ప్రభాతవార్త:** కావలి న్యాయస్థానాల పరిధిలో 8 న జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్ సేవలను వినియోగించుకోవాలని కక్షిదారులకు లోకఅదాలత్ సభ్యులు ఎం.మాలకొండ రెడ్డి కోరారు. కోర్టుకు రాని కేసులు పెండింగ్ కేసులు ఖర్చు కాలయాపన లేని అప్పీల్ లేని అంతిమ తీర్పులను లోక్ అదాలత్‌లో ఇవ్వటం జరుగుతుందని తెలిపినారు. అలాగే కావలి న్యాయస్థానాల న్యాయమూర్తుల ఆధ్వర్యంలో కావలిలో జరుగు మెగా లోక్ అదాలత్ లో కక్షిదారులకు సత్వర న్యాయం అందుతుందని తెలిపారు. లోక్ అదాలత్ లో నిరుపేదలకు, ఎస్సీ, ఎస్టీ లకు ఉచిత న్యాయ సహాయము న్యాయ సలహాలు కూడా ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ మెగా జాతీయ లోక ఆధాలత్ లో కొండాపురం, జలదంకి, కలిగిరి, కావలి, బోగోలు, మండలాల నుండి కక్షిదారులు సత్వర న్యాయం కొరకు ఈ లోక్‌అదాలత్ సేవలను వినియోగించుకొని ప్రశాంతంగా జీవించాలని తెలిపినారు.

## రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యరంగానికి కేటాయించిన కేటాయింపులు సమంజసంగా లేవు

**బిట్రగుంట మార్చి 2 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం 2025–26 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్లో ఆరోగ్య రంగానికి కేటాయించిన నిధులు సమంజసం గా లేవని ప్రజా ఆరోగ్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎంవి. రమణయ్య తీవ్ర ఆందోళనను, నిరాశను వ్యక్తంచేసారు.. ప్రజారోగ్యం కొరకు ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూ హెచ్ఓ) ఇచ్చిన మార్గదర్శకాలు, మన రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం పరిశీలిస్తే మన రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య రంగానికి కేటాయించిన నిధులు చాలా తక్కువగా ఉన్నాయి. బడ్జెట్ పత్రాల ప్రకారం వైద్య, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమశాఖకు కేవలం రూ.19,264.63 కోట్లు మాత్రమే కేటాయించారు. ఇది స్థూల రాష్ట్ర దేశీయ ఉత్పత్తి (జిఎస్‌డిపి)లో 6% ఆరోగ్య రంగానికి కేటాయించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ)సూచించిన దానికి పూర్తిగా విరుద్ధం. ఈ బడ్జెట్ ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆరోగ్యం ,శ్రేయస్సు పట్ల పూర్తి నిర్లక్ష్యాన్ని చూపుతుందని ప్రజా ఆరోగ్య వేదిక భావిస్తుంది. స్థూల రాష్ట్ర ఉత్పత్తి (జిఎస్‌డిపి)లో 2.5%కి పెంచుతామని ప్రభుత్వం ఇచ్చిన హామీ కూడా నెరవేరలేదు. ఈ బడ్జెట్లో ఆరోగ్య రంగ కేటాయింపు. జిఎస్‌డిపి లో 1.5% కంటే తక్కువగా ఉంది. ఈ కేటాయింపు కీలకమైన ఆరోగ్యరంగాన్ని చాలాకాలంగా నిర్లక్ష్యం చేస్తున్నట్లు స్పష్టంగా తెలుస్తోంది .రాష్ట్రవ్యాప్తంగా ఆసుపత్రులలో తగినంత మౌలిక సదుపాయాలు లేక నాణ్యమైన ఆరోగ్య సేవలను అందించడంలో .ప్రభుత్వాసుపత్రులు అనేక ఇబ్బందులు పడుతున్నాయి. సిబ్బంది కొరత తీవ్రంగా ఉండటం వల్ల ఆరోగ్య వ్యవస్థ మరింత కుంటుపడి, సకాలంలో సమర్థవంతమైన వైద్యాన్ని అందించడంలో ఆటంకాలు ఎదుర్కొంటున్నాయి. అంతేకాకుండా, మారుతున్న పెరుగుతున్న సంక్లిష్ట వ్యాధి విధానాలు దృఢమైన బాగా నిధులు కేటాయించిన ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేయా లని డిమాండ్ చేశారు.

## నేడు కలువాయిలో ప్రజా విజ్ఞప్తుల దినోత్సవం



కలువాయి మార్చి 2 ప్రభాతవార్త 3 వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు కలువాయిలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజా విజ్ఞప్తుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమం జరుగుతుందని ఈకార్యలయమునకు మండల లెవల్ అధికారులు హాజరౌతారని మండలంలోని ప్రజలందరు దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ భవానీ పిలుపునిచ్చారు.

## ట్రాఫిక్ నియమాలు ఖచ్చితంగా పాటించాలి



దగదర్తి, మార్చి 2, ప్రభాతవార్త సుప్రీంకోర్టు జారీ చేసిన ఆదేశాల మేరకు కొత్త ట్రాఫిక్ రూల్స్ పాటించాలని దగదర్తి ఎస్సై జంపని కుమార్ తెలియజేశారు. ఆదివారం ఎస్సై వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై జంపని కుమార్ మాట్లాడుతూ .. టూ వీలర్‌పై వెళ్తున్న ఇద్దరికి తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ఉండాలని, హెల్మెట్ ఉండటం వల్ల అనుకోకుండా బండి మీద నుంచి కింద పడిన తలకు దెబ్బ తగలకుండా హెల్మెట్ కాపాడుతుందని అన్నారు. చాలా వరకు ప్రమాదాల నుండి బయటపడవచ్చని, హెల్మెట్ ధరించి ఉండాలని ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పించారు. అంతే కాకుండా డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపరాదని ఇన్సూరెన్స్, పొల్యూషన్ , కంట్రోల్ బోర్డు జారీ చేసిన సర్టిఫికేట్ ఉండాలని, మైనర్లకు వాహనం ఇవ్వరాదని, వాహనం చిన్న పిల్లలకు ఇచ్చిన యెడల కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని ఎస్సై హెచ్చరించారు.

## ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**సైదాపురం, మార్చి 2, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీఓ పురుషోత్తం శివకుమార్, తహశీల్దార్ ఈగ రమాదేవి తెలిపారు. ఈవేదికలో మండల స్థాయి అధికారులు ఉదయం 10గంటల నుంచి అందుబాటులో ఉంటారని, ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో తెలియజేసి నిర్ణీత సమయంలో సమస్యలు పరిష్కారం పొందవచ్చని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లా కేంద్రంకు వెళ్లాల్సిన పని లేకుండా ప్రజా సమస్యలు మండల స్థాయిలోనే పరిష్కారం పొందవచ్చని, ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని ఎంపీడీఓ పురుషోత్తం శివకుమార్, తహశీల్దార్ ఈగ రమాదేవి ఒక ప్రకటనలో తెలిపారు.

## వేడుకగా శ్రీదేవి,భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి వారి రథోత్సవం





**బుచ్చి మార్చి 2 ప్రబాతవార్త** ఆపద మొక్కుల వాడా .... అనాధరక్షఖ..... గోవిం దా.... .గోవిందా ....అంటు భక్త జనవాహిని ఆ బ్రహ్మాండనాయకుని కీర్తించంగా రథోత్సవం అశేష భక్త జనవాహిని గోవింద నామ స్మరణ నడుమ కన్నుల పండుగగా సాగింది. బుచ్చిరెడ్డిపాళెంలోని రామకృష్ణానగర్‌లో కొలువైవున్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి వారి రథోత్సవం వేడుకగా సాగింది. ఆలయం వద్ద నుండి బ్రహ్మాండనాయకుని రథోత్సవం ఉదయం 10 గంటల నుండి అశేష భక్త జనసందోహం గోవింద నామస్మరణ మద్య ప్రారంభం అయింది. రథోత్సవం ముందు చిన్నారుల కోలటం, భక్తుల భజనలు చేసుకుంటు స్వామి వారి రథోత్సవం సాగింది.మొదట చెన్నూరురోడ్డు మీదుగా బస్టాండ్ వరకు సాగిన రథోత్సవం ఆ తరువాత కొత్త బస్టాండ్ వరకు వెళ్ళింది,భక్తులు గుమ్మడికాయాలు ఉంచి, మిరియాలు చల్లి మొక్కులు తీర్చుకున్నారు. పెద్దఎత్తున భక్తులు చలి వేంద్రాలు ఏర్పాటు చేశారు. కొంతమంది భక్తులు పులిహోర, దద్దోజనం,మజ్జిగ ప్యాకిట్లు, వాటర్ ప్యాకిట్లు అందజేశారు. సిఐ శ్రీనివాసులురెడ్డి,ఎస్ఐ సంతోష్‌రెడ్డి ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ట్రాన్స్‌కో అధికారులు సకాలంలో విద్యుత్ పునరుద్దించారు. కార్యక్రమాలను కమీటి వారు పర్యవేక్షించారు.

## భక్తి శ్రద్దల నడుమ గోపూజ




**బుచ్చి మార్చి 2 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని ఓం నమః శివాయ ఆధ్యాత్మిక సేవా సంఘం అద్యక్షులు రాజా మల్లికార్జున నేతృత్వంలో అత్యంత భక్తి శ్రద్దల నడుమ గోపూజా కార్యక్రమం జరిగింది. ప్రతి సంవత్సరం రథోత్సవం రోజు శ్రీదేవి,భూదేవి సమేతుడైన శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు, గోపూజ నిర్వహించడం ఆనవాయితీ అని ఆయన తెలిపారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్ద ప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో రాజా మల్లికార్జున కుటుంబసభ్యులు రాజా కుసుమకుమారి, కామాక్షి భవానీప్రియ, జ్ఞానేవ్వరీ , ఓం నమః శివాయ ఆద్యాత్మిక సేవా సంఘం సెక్రటరీ గాదంశెట్టి రమేష్‌బాబు దంపతులు పాల్గోన్నారు.

## ఎస్సీల అభ్యున్నతి టీడీపీ లక్ష్యం



**నెల్లూరు, మార్చి 2, ప్రభాతవార్త-వైద్యం** ఎస్సీల అభ్యున్నతే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి మాతంగి కృష్ణ తెలిపారు. ఆదివారం బుజబై నెల్లూరులోని మాతంగి కృష్ణ తన కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఎస్సీల సంక్షేమానికి పెద్దపీట వేశాడని ఆయన అన్నారు. అసెంబ్లీలో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌లో ఎస్సీలకు రూ.20వేల కోట్లుకు పైగా కేటాయించిన ముఖ్యమంత్రి చంద్రబాబు కూటమి నేతలకు టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్సీ సెల్ మాతంగి కృష్ణ టీడీపీ రాష్ట్ర నాయకులు దేగా రవి రాఘవేంద్ర కృతజ్ఞతలు తెలిపారు. గత 5 సంవత్సరాలలో ఎస్సీలకు ఒక రూపాయి కూడా జగన్‌మోహన్డ్డి కేటాయించకపోగా దళితులను దారుణంగా అవమాన పరిచారని మండిపడ్డారు. కేటాయించిన బడ్జెట్ ద్వారా ఎస్సీ కుటుంబాలలో ఎస్సీ కార్పొరేషన్ అందించే లోన్‌లు ద్వారా ఆర్థిక అభివృద్ధి చెందటానికి కారణమైన కూటమి నేతలకురాష్ట్రంలో ఉన్న దళితులందరి తరుపున ధన్యవాదాలు తెలుపుతున్నాను. దళితుల అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యమని గుర్తు చేశారు.ఎస్సీ టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం



**వింజమూరు, మార్చి 2, ప్రభాతవార్త** వింజమూరులోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవస్వామి వారి ఆలయం ఎదురుగా శ్రీ అభయాంజనేయస్వామి వారి ఏకశిలా విగ్రహ విగ్రహాన్ని స్వామివారి భక్త బృందం ఆదివారం ఉదయం అత్యంత భక్తిశ్రద్దలతో ప్రతిష్ఠ మహోత్సవాన్ని వేడుకగా నిర్వహించారు. ముందుగా విగ్రహ ప్రతిష్ఠ ప్రాంగణ పరిధిలో గత మూడు రోజులుగా స్వామివారికి జలాశవాసం, శయనాదివాసం, ధాన్యాదివాసం, పుష్పాదివాసంతో పాటుగా కళా హోమంలో సత్య హోమములు పరివార దేవతా మోమములు జరిపించారు. అలాగే ఆదివారం ఉదయం గణపతి పూజ పుణ్యాహవచనం, గర్తపూజ రత్నలో హన్యాసము నిర్వహించి, యంత్ర విగ్రహ ప్రతిష్ఠ సూత్ర సంధానం, ప్రాణ ప్రతిష్ఠ విగ్రహ విప్ర న్యాదేను కన్య అగ్ని కుంభ దర్శనం మహాకుంభాభిషేకం కార్యక్రమాలను జరిపించారు. అనంతరం సీతారాముల కళ్యాణోత్సవాన్ని భక్తిశ్రద్దలతో జరిపించారు. అనంతరం ఎర్రబెల్లి పాలెం స్వామివారి భర్త బృందంచే అన్నదాన కార్యక్రమం జరిపించారు. భవాని శంకర్ శర్మ గోపాల్ శర్మ శివ సాయి శర్మ శ్రావణ్ కుమార్ శర్మ, చంద్రశేఖర్ శర్మ, సునీల్ కుమార్ శర్మ, స్థానిక ఆలయ అర్చకులు కోనేటి రంగనాథ చార్యులు తదితరులు కార్యక్రమానలు పర్యవేక్షించారు. భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదాములు వితరణ చేశారు. విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా కలిగిరి సీఐ వెంకటనారాయణ, వింజమూరు ఎస్సై వీరప్రతాప్ తన సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

## ప్రజా విజ్ఞప్తుల దినోత్సవాన్ని సద్వినియోగం చేసుకోండి

### - చైర్‌పర్సన్ మోర్ల సుప్రజామురళీ



**బుచ్చి మార్చి 2 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలోని ప్రజలందరు సోమవారం ప్రజా విజ్ఞప్తుల దినోత్సవాన్ని సద్వినియోగం చేసుకోవాలని చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ పిలుపునిచ్చారు. మున్సిఫల్ కార్యాలయంలో పట్టణానికి సంబందించి సమస్యలు పరిష్కరించేందుకు కమీషనర్, టౌన్‌ప్లానింగ్ అధికారులు, అందరు అందుబాటులో ఉంటారని బుచ్చి నగర పాలక పంచా యితీ ప్రజలందరు దీనిని సద్విని యోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.

## ప్రజా విజ్ఞప్తుల దినోత్సవాన్ని సద్వినియోగం చేసుకోండి



**బుచ్చి మార్చి 2 ప్రభాతవార్త** ప్రజా విజ్ఞప్తుల దినోత్సవాన్ని మండలంలోని ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దారు అంబటి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గోంటారని ఆయన తెలిపారు.ప్రజలు పలు సమస్యలపైన అర్జీలు సమర్పించి సమస్యలు పరిష్కరించుకోవాలని ఆయన కోరారు.

## 1977 పదోతరగతి పూర్వ విద్యార్దుల అపూర్వ కలయిక




**బుచ్చి మార్చి 2 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం డిఎల్ఎన్ఆర్ హైస్కూల్‌లో 1977 వ సంవత్సరంలో పదోవ తరగతి చదివిన పూర్వ విద్యార్దులు 47 సంవత్సరాల తరువాత ఆదివారం హైస్కూల్‌లో కలిశారు. ఆనందంగా ఒకరిని ఒకరు పలకరించుకున్నారు. అనాడు చదువుకున్న రోజులు, పాఠశాల, గురువులు అందర్ని ఒక్కసారి గుర్తు చేసుకొని మిత్రులందరు అప్యాయంగా పలకరించుకున్నారు. వీరికి విద్య నేర్పించిన గురువులు డి.శ్రీనివాసరావు, డి.వి శేషయ్యలను సత్కరించారు. అలాగే పాఠశాలకి 19000 విలువ చేసే పుస్తకాలను పాఠశాల గ్రంధాలయానికి ఇన్‌చార్జి మస్తాన్‌రావుకి అందజేశారు. అందరు సంతోషంగా అనాటి వారి అనుభవాలను జ్ఞాపకాలను పలకరించుకుంటు వారు చదివిన తరగతి గదిలో కూర్చుని కొద్దిసేపు ఉపా ద్యాయులతో గడిపారు. ఈకార్యక్రమంలో ఆ బ్యాచ్‌లోని 61 మంది పాల్గోన్నారు. కార్యక్రమ నిర్వా హకులుగా నేలనూతల శ్రీదర్, తన్నీరు సుధాకర్,వకుళాభరణం సుధీర్, లేబూరు నరి, మల్లికార్జున శర్మ, శేషయ్య, నజీర్, డాక్టర్ జగదీష్, రవీందర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, మస్తాన్,వెంకటేశ్వర్లు, ప్రశాంతి,దేవసేన, తదితరులు పాల్గోన్నారు.

## కౌండిన్య మహర్షి ట్రస్టు ఆద్వర్యంలో మజ్జిగ చలివేంద్రం



**బుచ్చి మార్చి 2 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డి పాళెంలోని చెన్నూరురోడ్డులో శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి రథోత్సవం సందర్భంగా కౌండిన్య మహర్షి ట్రస్టు ఆద్వర్యంలో పెద్ద ఎత్తున మజ్జిగ,వాటర్ ప్యాకిట్లు చలివేంద్రం ఏర్పాటు చేశారు. గత 9 సంవత్సరాల నుండి రథోత్సవం సందర్భంగా ఈ చలి వేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. మోర్ల మురళీ,మోర్ల భరత్, రావుల ప్రసాద్‌గౌడ్, కుడుముల విజయకృష్ణా, డాక్టర్ అశోక్, మోర్ల ఉమా,నరేంద్ర, మెర్ల బాబురావు, తాళ్ళ వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ, జగన్‌మోహన్, వివేక తదితరులు పాల్గోన్నారు.

## అట్టహాసంగా వర్చ్సాసా బ్లూమ్‌ఫీల్డ్ మెగా వెంచర్ ప్రారంభోత్సవం



**మనుబోలు, మార్చి2 ,ప్రభాతవార్త** మనోబోలు నేషనల్ హైవే పక్కన ఆదివారం వర్చ్సాసా లైఫ్‌స్పేస్ వారి వర్చ్సాసా బ్లూమ్‌ఫీల్డ్ మోగా వెంచర్ ప్రారంబోత్సవ వేడుకలను రాయకీయ ప్రముఖులు, సినీ తారాల సమ క్షంలో అట్ట హాసంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్యఅతిధిగా సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్ర మోహన్‌రెడ్డి, సినీ తారలు ఐశ్వర్యరాజేష్, నిధి అగర్వాల్‌లు పాల్గొని జ్యోతి ప్రజ్వల గావించి లాంచనంగా ప్రారంబించారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతు బెంగుళూరు, హైదరాబాద్, నెలూ ్లరుల్లో అనేక వెంచర్స్‌ను విజయవంతంగా ఏర్పాటుచేసిన నమ్మదగిన సంస్ధ వర్చ్సాసా అని కొనియాడారు. అందరూ నూతన వెంచర్స్‌ను ఆదరించాలన్నారు.వర్చ్సాసా అధినేతవాయుగుండ్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతు నగరప్ర జల పెట్టుబడికి నమ్మదగిన సంస్ధ తమదేనన్నారు. ఇప్పటికే తెలంగాణా, ఆంధ్రా, కర్ణాటకా రాష్ట్రాల్లో అనేక వెంచ్చర్లు ప్రారంబించి ప్రజల ఆదరాబిమానాలను అందుకున్నారమని, నేడు ఈ బ్లూమ్‌ఫీల్డ్ వెంచర్‌ను ప్రా రంబించటం సంతోషంగా ఉందన్నారు. ప్రారంబోత్సవం క్రింద నేడు ప్లాట్స్ బుక్‌చేసుకున్న వారికి అరకేజీ వెండి బహుమతిగాఇ ఇస్తున్నామని , ఈఎంఐ సదుపాయం, బ్యాంక్‌లోన్ ఫెసిలిటీలు కల్పిస్తున్నామన్నారు. సుమారు 70 ఎకరాల్లో ఈ వెంచర్ ప్రారంబించామన్నారు. ఇప్పటి వరకు తాము ఏర్పాటుచేసిన అన్నీ వెంచ ర్స్‌తో లబ్దిదారులు లాబాల బాట బట్టారన్నారు. తమ వెంచర్ ప్రారంబోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే సోమి రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అనంతరంసినీ తారలు, జబర్దస్ కళాకారులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో జిఎం శివాజీ, మేనేజర్ దివ్య, సిజి ఎంలు సుధాకర్, సత్తార్, కాంచన , ప్రసాద్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ల ఐక్యవేదిక వితరణ

### - దేవాలయాలకు 7 ఫాన్లు అందజేత




**కోవూరు, మార్చి 2 ప్రభాతవార్త** : కోవూరుకు చెందిన రెడ్ల ఐక్యవేదిక ఆదివారం కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవస్థానానికి 5ఫ్యాన్లను ప్రధాన అర్చకులు శ్రీకాంతాచార్యులుకు అందజేశారు. అదేవిధంగా కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానానికి మరో రెండు ఫ్యాన్లను అందజేశారు. ఈ సందర్భంగా రెడ్ల ఐక్యవేదిక జిల్లా ఉపాధ్యక్షుడు జక్కంరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ తొలిసారిగా ఇటువంటి సామాజిక కార్యక్రమాలను చేపట్టాలని ఇటీవల వలన జరిగిన ఐక్యవేదిక సమావేశంలో నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. అందులో భాగంగా ఆదివారం రెండు దేవాలయాలకు 7 ఫ్యాన్లను అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక నేతలు వి. మధుసూదన్‌రెడ్డి, పి. శ్రీహరిరెడ్డి, పి. హరికు మార్‌రెడ్డి, పి. మస్తాన్‌రెడ్డి, ఏ. శ్రీనురెడ్డి, వేమిరెడ్డి సుష్మ, తదితరులు ఉన్నారు.




## మారండి మీరు..



**కోవూరు, మార్చి 2 ప్రభాతవార్త** : కోవూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో అనుమానితులుగా వివిధ కేసుల్లో ముద్దాయిలుగా, రౌడీలుగా నిందితులుగా నమోదై ఉన్న వారు ఎన్నిసార్లు చెప్పినా వారి తీరు మార్చుకోలేదని కోవూరు ట్రైనీ డీఎస్పీ ఏ. శివప్రియ అన్నారు. కోవూరు పోలీస్‌స్టేషన్ ప్రాంగణంలో ఆదివారం రౌడీ మేళా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటికైనా ఇటువంటి కేసుల్లో నమోదై ఉన్న వారు ఇకనైనా తమ తీరు మార్చుకుని మంచి ప్రవర్తనతో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రంగనాథ్ గౌడ్, ఉన్నారు.

## న్యాయ శాస్త్రంలో అఖిల్‌కు డాక్టరేట్



**నెల్లూరు కలెక్టరేట్, మార్చి 2, ప్రభాతవార్త** భారత దేశ రాజధాని న్యూఢిల్లీలో జరిగిన విశిష్ట సన్మాన కార్యక్రమంలో నెల్లూరు జిల్లా వాసి అయిన ప్రముఖ సామాజిక సేవకుడు,విద్వాంసుడు మహమ్మద్ అఖిల్ అహ్మద్‌కి న్యాయ శాస్త్రంలో (న్యాయ శాస్త్ర) డాక్టరేట్ ప్రదానం చేయడం జరిగింది. సామాజిక న్యాయం, మానవతా సేవల రంగంలో వారి అనుకూల కృషి, అహింసా సిద్ధాంతాల ప్రచారానికి గుర్తింపుగా ఈ ప్రతిష్ఠాత్మక సన్మానం లభించింది.

## నేరాల నియంత్రణకు సీసీ కెమెరాల దోహదం



**కోవూరు, మార్చి 2 ప్రభాతవార్త** : కోవూరు సర్కిల్ పరిధిలోని కోవూరు, ఇందుకూరుపేట మండలాల్లో ఇటీవల కాలంలో రాష్ట్ర పోలీస్ అధికారులు, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సీసీ కెమెరాల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సానించడం జరిగిందని కోవూరు సీఐ వి. సుధాకర్‌రెడ్డి అన్నారు. కోవూరులోని సర్కిల్ కార్యాలయంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ ఈ సీసీ కెమెరాలు ఏర్పాటు వలన నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ప్రస్తుతానికి సర్కిల్ పరిధిలో దొంగతనాల శాతాన్ని ఘననీయంగా తగ్గించేలా ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. వస్త్ర వ్యాపార , కుదువ దుకాణాల వద్ద ఆయా సంస్థల యాజమానులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుని తమ శాఖకు అనుసంధానం చేస్తే నేరాల శాతాన్ని ఘననీయంగా తగ్గించేందుకు అవకాశం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని వ్యాపారస్తులు పోలీసులకు సహకరించి వారి వారి షాపుల దగ్గర నాణ్యమైన సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రస్తుతం వేసవి కాలం సమీపిస్తున్న నేపథ్యంలో ఆరుబయట నిద్రించే వారు , ఆరుబయట కూర్చునే మహిళలు కూడా పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ట్రైనీ డీఎస్పీ ఏ. శివప్రియ, ఎస్సై రంగనాథ్ గౌడ్‌లు ఉన్నారు.

## శ్రీసాయిదర్బార్‌లో శ్రీ పాండురంగ ఆనంద అగ్నిగుండ మహోత్సవం




**నెల్లూరు,మార్చి2 ప్రభాతవార్త-విద్య** నగరంలోని స్దానిక బాలాజీ నగర్,పద్మావతి నగర్‌లో వెలసియున్న శ్రీ సాయి దర్బార్(అద్దాల సాయి బాబా మందిరం)లో శ్రీసాయినాధస్దామి, శ్రీ పాండురంగ స్వామి వార్ల 3వ ఆనంద అగ్ని గుండ మహోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం రాత్రి నుండి ఆదివారం ఉదయం వరకు గురువులు లక్ష్మీసాయి ఆధ్వర్యంలో పండరీ భజనలు గావించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన 30మంది పండరి భనక గురువుల సమక్షంలో భక్తులు ఈ వేడులను నిర్వహించారు. శ్రీలక్ష్మీ నరసింహస్వామి అవతారాలు, శ్రీకృష్ణ లీలలు, ఘెరాకుంబార్ ఘట్టము,ఉగ్రనరసింహస్వామి దందడకము అందరిని విశేషంగా ఆకట్టుకున్నాయి. వేకువ జామున భక్తులు పెద్ద సంఖ్యలో అగ్ని గుండ ప్రవేశంచేసి భక్తిని చాటుకున్నారు. అనంతరం భక్తులకు తీర్ద ప్రసాదాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సాయి దర్బార్ మందిర చైర్మన్ మధుసాయి, సలహదారులు పాబోలు రామ సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు మాదన్నగారి పల్లికి జిల్లా కలెక్టర్ రాక

**కలువాయి మార్చి 3 ప్రభాతవార్త** కలువాయి మండలంలోని మాదన్నగారి పల్లికి సోమవారం జిల్లా కలెక్టర్,ఆర్ డిఒ వస్తున్నట్లు తహసిల్దారు శ్యామ్ సుందర్‌రాజు తెలిపారు. ఉదయం 10.30 నిమిషాలకు వారు మాదనగారిపల్లి సచివాలయం వద్ద గ్రామంలోని గత ప్రభుత్వంలో జరిగిన రీసర్వే కార్యక్రమంలో ధరఖాస్తు భూములను ప్రభుత్వ భూములు గాను అదే విధంగా పట్టా భూములు,విస్తీర్ణంలో ఏర్పడిన వ్యత్యాసాలను తదితర విషయాలపై ప్రజా విజ్ఞప్తుల కార్యక్రమాన్ని ఉదయం 10.30 నుండి ప్రారంభం కానున్నట్లు ఆయన తెలిపారు.మాదన్న గారిపల్లి రెవిన్యూ పరిధిలో భూములున్న రైతులందరు పాల్గోని ఈకార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.